# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 347 | గురువారం, 14 ఆగస్ట్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


## 24/7 సేవల్లో హైడ్రా

**3565 మందితో విధుల నిర్వహణ**
**309 ప్రాంతాల్లో హైడ్రా నిత్యం నిఘా**
**నగరంలోని 436 ప్రాంతాలు నీట మునిగే అవకాశం**
**అధికారులు అనుక్షణం అప్రమత్తం!**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో 'హైడ్రా' అప్రమత్తమైంది. 24/7 సేవలందించే పనిలో నిమగ్నమైంది. రహదారులపై నీరు నిలవకుండా.. ఎప్పటికప్పుడు క్యాచ్పిట్లలో, కల్వర్టుల్లో చెత్తను తొలగిస్తూ వరద సాఫీగా సాగేలా హైడ్రా బృందాలు పని చేస్తున్నాయి. నగర వ్యాప్తంగా 436 ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందని హైడ్రా గుర్తించింది. ఇందులో 150 ప్రాంతాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించింది. ఆ ప్రాంతాల్లో హెవీ మోటార్లు ఏర్పాటు చేయడమే కాకుండా.. వరద సాఫీగా వెళ్లేలా ..మిగతా 2లో





# భాగ్యనగరంలో భారీ వర్షం

**ఎక్కడికక్కడ నిలిచిపోయిన ట్రాఫిక్**
**నగరవాసులు రాకపోకలకు ఇబ్బందులు**
**జీహెచ్ఎంసీ పరిధిలో ఒంటిపూట బడులు**
**ఐటీ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి వర్క్ ఫ్రం హోం**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపుర్, రాయదుర్గం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్, ఎస్సార్ నగర్, ఎర్రగడ్డ, అమీర్‌పేట్, పంజాగుట్ట, బోరబండ, యూసఫ్ గూడా, దుండిగల్, గండి మైసమ్మ, మల్లంపేట, బహదూర్‌పల్లి, సూరారం, కొంపల్లి, సుచిత్ర, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, బాలానగర్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, జవహర్ నగర్, బొల్లారం, ప్యాట్నీ, పారడైజ్, చిలకలగూడ, మారేడుపల్లి, కోఠి, సుల్తాన్ బజార్, బేగంబజార్, నాంపల్లి, బషీర్ బాగ్, హిమాయత్ నగర్, నారాయణ గూడ, ట్యాంక్ బండ్, ..మిగతా 2లో

## తరాలు మారినా మారని బతుకులు

**మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో భారీ వర్షాలు**
**కల్వర్ట్ పైనుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు**
**వరదల కారణంగా స్థానిక జనం అవస్థలు**

02



## కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవాలి

**భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాల ప్రజల తీవ్ర ఇబ్బందులు**
**ఈ విపత్కర పరిస్థితుల్లో బీఆర్ఎస్ శ్రేణులు అండగా నిలవాలి**
**వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల నేతలు అప్రమత్తంగా ఉండాలి**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్, ప్రజాస్వరం :**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ విపత్కర పరిస్థితుల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు వర్ష బాధితులకు అండగా నిలవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అండగా నిలవాలన్నారు కేటీఆర్. ఇప్పటికే అన్ని రంగాల్లో విఫలమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నా, లేకపోయినా.. ప్రతిపక్షంగా మన బాధ్యత ఎక్కువని ..మిగతా 2లో





## కాళేశ్వరం ప్రాజెక్టు కింది జలాశయాలను నింపండి

**రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలి**
**జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలను నింపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మిడ్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్ సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను ..మిగతా 2లో

## కోదండరామ్, అలీఖాన్ నియామకం రద్దు!

**ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు**
**నియామకాలను సవాల్ చేస్తూ.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్**




**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ ఎమ్మెల్సీల నియామకంను రద్దు చేసింది. కోదండరామ్, అలీఖాన్ నియామకాలను నిలిపివేస్తూ ..మిగతా 2లో



## ప్రాణాలు రిస్క్‌లో ఉన్నాయి

**వీర్ సావర్కర్‌పై తాను చేసిన ప్రకటన కారణంగా..**
**బహిరంగంగా ఇద్దరు నాయకులు నన్ను బెదిరించారు**
**రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు!**

02

## ఆరు వారాల్లో ప్లాన్ ఇవ్వండి!



**కంచ గచ్చిబౌలిలో నరికిన చెట్ల స్థానంలో పచ్చదనం పునరుద్ధరించాలి**
**సవరించిన ప్రణాళికకు తెలంగాణ ప్రభుత్వానికి ఆరు వారాల గడువు**
**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని 400 ఎకరాల భూమిపై వివాదం**
**చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ**
**అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసం తగదని సుప్రీం స్పష్టీకరణ**
**చెట్ల నరికివేత నిలిపివేసినట్లు కోర్టుకు తెలిపిన ప్రభుత్వం**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

హైదరాబాద్ నగరానికి ఊపిరితిత్తులుగా భావించే కంచ గచ్చిబౌలి ప్రాంతంలో నరికివేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. 400 ఎకరాల భూమి విషయంలో అడవులు, వన్యప్రాణులు, సరస్సులకు ఎలాంటి నష్టం జరగకుండా చూసేలా సవరించిన ప్రణాళికను ఆరు వారాల్లోగా సమర్పించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. కోర్టు ఆదేశాల మేరకు చెట్ల నరికివేతను పూర్తిగా నిలిపివేసినట్లు తెలంగాణ ప్రభుత్వం ..మిగతా 2లో



## ప్రణాళికలు రూపొందించండి

**భూములకు భూధార్ నెంబర్ల కేటాయించాలి**
**మ్యుటేషన్ల దరఖాస్తులను పరిష్కరించాలి**
**ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి**
**అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రాష్ట్ర వ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే, రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను ..మిగతా 2లో



## చరిత్రలో ఇదే తొలిసారి

**రాఖీ పౌర్ణమికి టీజీఎస్ఆర్టీసీ రికార్డు ప్రయాణాలు**
**బస్సులను పెద్ద ఎత్తున వినియోగించుకున్న మహిళలు**
**రోజుల్లో 3.68 కోట్ల మంది రాకపోకలు**
**ఆగస్ట్11న అత్యధికంగా 45.94 లక్షల మంది**

02

# ప్రాణాలు రిస్క్‌లో ఉన్నాయి

- వీర్ సావర్కర్‌పై తాను చేసిన ప్రకటన కారణంగా..
- బహిరంగంగా ఇద్దరు నాయకులు నన్ను బెదిరించారు
- రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు!



తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ పూణేలోని ప్రత్యేక కోర్టుకు హాజరైన సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. వీర్ సావర్కర్‌పై తాను చేసిన ప్రకటన కారణంగా తన ప్రాణాలకు ముప్పు ఉందని అన్నారు. బహిరంగంగా ఇద్దరు నాయకులు తనను బెదిరించారని రాహుల్ తెలిపారు. తాను కోర్టుకు హాజరైన సమయంలో అదనపు భద్రతను కల్పించాలని రాహుల్ డిమాండ్ చేశారు.

**కోర్టుకు రాహుల్ ఎందుకు వచ్చారంటే..**

సత్యకి సావర్కర్ అనే ఫిర్యాదుదారుడు పూణేలోని ప్రత్యేక కోర్టులో రాహుల్ గాంధీపై కేసు దాఖలు చేశారు. వాస్తవానికి ఈ కేసు వీర్ సావర్కర్‌పై పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలకు సంబంధించినది. ఈక్రమంలో కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫిర్యాదుదారుడు నాథూరామ్ గాడ్సే, గోపాల్ గాడ్సే వారసుడని, వారి చరిత్ర హింసాత్మక కార్యకలాపాలతో ముడిపడి ఉందని అన్నారు. రాహుల్ గాంధీ తరపున న్యాయవాది మిలింద్ దత్తాత్రయ పవార్ కోర్టుకు లిఖితపూర్వక దరఖాస్తును సమర్పించారు. ఫిర్యాదుదారుడు నాథూరామ్ గాడ్సే, గోపాల్ గాడ్సే వారసులని, వారి చరిత్ర హింసాత్మక కార్యకలాపాలతో ముడిపడి ఉందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుత రాజకీయ వాతావరణం, కొంతమంది నాయకుల వివాదాస్పద ప్రకటనలతో రాహుల్ గాంధీ ప్రాణాలకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని పవార్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పిటిషన్‌లో రవ్‌నీత్ సింగ్ బిట్టు పేరు ప్రస్తావించారు. రాహుల్‌ను దేశంలోనే నంబర్ వన్ ఉగ్రవాదని రవ్‌నీత్ అభివర్ణించినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌లో బీజేపీ నాయకుడు తర్వీందర్ సింగ్ మార్వా పేరు కూడా చేర్చారు. రాహుల్ గాంధీ పరిస్థితి తన నానమ్మ పరిస్థితిలా ఉంటుందని తర్వీందర్ సింగ్ అన్నారని తెలిపారు. విచారణకు హాజరయ్యే సమయంలో రాహుల్ గాంధీకి అదనపు భద్రత కల్పించాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు.

# కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవాలి

మొదటిపేజీ తరువాయి

గుర్తుచేస్తూ, బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు, పాలు, ఆహారం, మందులు, బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. అత్యవసర వైద్య అవసరాల కోసం కూడా అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద నీరు నిలిచిన ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో ఇప్పటికే వరద వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ప్రభుత్వ వైఫల్యం వలన ఇబ్బందులు పడుతుండడం పైన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలకు చెందిన పార్టీ లీడర్లు శ్రేణులు సహాయక చర్యల్లో మరింత చొరవ చూపాలన్నారు. ఈ మేరకు ఆ మూడు జిల్లాల పార్టీ నేతలతో కేటీఆర్ మాట్లాడారు. ఈ కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పార్టీ ప్రజలకు అండగా ఉంటుంది. అందరూ ధైర్యంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.



# ప్రణాళికలు రూపొందించండి

మొదటిపేజీ తరువాయి

త్వరగా పరిష్కరించాలని చెప్పారు. బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని, కార్యాయాలు పూర్తిగా ప్రజలకు స్నేహ పూర్వక వాతావరణంలో, సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు వివరించగా, ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని తలెత్తిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు కింది జలాశయాలను నింపండి

మొదటిపేజీ తరువాయి

నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు పేర్కొన్నారు.

**క్యూలో నిలిచిన రైతులు..**
**ఆగిన హరీశ్ రావు**

హరీశ్ రావు సిద్దిపేట జిల్లాలోని రాఘవాపూర్‌లో పర్యటించారు. ఎరువుల కోసం రైతులు వరుసలో నిలుచొని ఉండటం చూసి ఆయన ఆగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటీపీ, ఒక బస్తా విధానం తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకోవడానికి కృత్రిమ కొరతను సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. ఎన్నికలు ఉన్నందున ఎరువులను బీహార్‌కు తరలిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు.

# చరిత్రలో ఇదే తొలిసారి

- రాఖీ పౌర్ణమికి టీఎస్ఆర్టీసీ రికార్డు ప్రయాణాలు
- బస్సులను పెద్ద ఎత్తున వినియోగించుకున్న మహిళలు
- రోజుల్లో 3.68 కోట్ల మంది రాకపోకలు
- ఆగస్ట్11న అత్యధికంగా 45.94 లక్షల మంది..



తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

'రాఖీ పౌర్ణమి' సందర్భంగా టీఎస్ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయి. రాఖీ పండుగ రోజు ఈ నెల 9న 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారు. ఒక్క రోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేయగా.. ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయి. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ తిప్పింది. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో సోదర, సోదరీమణుల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగించుకుని రాఖీ పండుగకు రికార్డు స్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారని వారి సేవలను కొనియాడారు. విపరీతమైన రద్దీలోనూ మహాలక్ష్మిమహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారని ప్రశంసించారు. ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్ల రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పడానికి ఈ రాఖీ పండుగ రికార్డులే నిదర్శనమన్నారు. టీఎస్ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ ఈ సందర్భంగా సజ్జనర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరు వారాల్లో ప్లాన్ ఇవ్వండి!

మొదటిపేజీ తరువాయి



తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే ఆ అభివృద్ధి సుస్థిరంగా ఉండాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పర్యావరణం, వన్యప్రాణుల ప్రయోజనాలను కాపాడుతూనే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వస్తే గతంలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని, అంతేకాకుండా రాష్ట్రప్రభుత్వాన్ని అభినందిస్తామని తెలిపారు. అయితే సమగ్ర ప్రణాళిక తయారు కోసం ఆరు వారాల సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది.

**ఏం జరిగింది?**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని ఈ భూమిలో ఐటీ మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) ద్వారా వేలం వేయాలని ప్రభుత్వం భావించింది. దీనికోసం పెద్ద ఎత్తున చెట్లను నరికివేయడంతో పర్యావరణవేత్తలు, యూనివర్సిటీ విద్యార్థులు తీవ్ర ఆందోళన చేపట్టారు. దీంతో ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి ఏప్రిల్‌లో విచారణ ప్రారంభించింది. ఏప్రిల్ 3న చెట్ల నరికివేతపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సుప్రీంకోర్టు, క్షేత్ర స్థాయి పరిశీలనకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సీఈసీ)ని ఆదేశించింది. జరిగిన నష్టాన్ని చూసి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం, గతంలో విచారణ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నరికివేసిన అడవిని పునరుద్ధరించాలని, లేదంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపాల్సి ఉంటుందని మే నెలలో హెచ్చరించింది. మంచి ప్రతిపాదనతో వస్తే కేసును ఉపసంహరించుకుంటామని, అయితే ధ్వంసమైన అడవిని మాత్రం కచ్చితంగా పునరుద్ధరించాలని కోర్టు స్పష్టం చేసింది.

# కోదండరామ్, అలీఖాన్ నియామకం రద్దు!

మొదటిపేజీ తరువాయి

సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఇద్దరి నియామకాలను సవాల్ చేస్తూ.. దాసోజు శ్రవణ్ కుమార్, సత్యనారాయణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉన్న కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలను బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు ఈరోజు తీర్పు వెలువరించింది. కోదండరామ్, అలీఖాన్ ఎమ్మెల్సీల పదవులను రద్దు చేసింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని పేర్కొంది. గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, సామాజిక సేవకే గవర్నర్ కోటా అని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. సెప్టెంబర్ 17కి తదుపరి విచారణను వాయిదా వేసింది. గవర్నర్ కోటా నామినేషన్లలో రాజకీయ జోక్యం ప్రశ్నార్థకమైంది. భవిష్యత్తులో పారదర్శక నామినేషన్లకు దారితీసే తీర్పు అని చెప్పొచ్చు.

# భాగ్యనగరంలో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి



సైదాబాద్, చంపాపేట్, సరూర్ నగర్, సంతోష్ నగర్, లంగర్ హౌస్, గుడిమల్కాపూర్, గోల్కొండ, జియాగూడ, మెహదీపట్నం, ఆసిఫ్ నగర్, పాతబస్తీ, చార్మినార్, బహదూర్‌పురా, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, బార్కస్, ఉప్పుగూడ, ఛత్రినాక ప్రాంతాల్లో వర్షం పడుతోంది. దీంతో నగరవాసులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలో బుధ, గురువారాల్లో ఒంటిపూట బడులు నడపాలని ఆదేశించారు. పిల్లల్ని మధ్యాహ్నం ఇంటికి పంపించేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఐటీ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి బుధవారం ఇంటి నుంచి పని చేసే అవకాశం ఇవ్వాలని ఆదేశిస్తూ ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కుండపోత వానలతో నగరంలోని రోడ్లు జలమయమై, ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందనే అంచనాలతో సర్కారు ఈ నిర్ణయం తీసుకుంది.

**తెలంగాణలో రెడ్ అలర్ట్**

తెలంగాణ అంతటికీ ఇవాళ, రేపు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్‌మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. "నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశాం. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయి" అని నాగరత్న తెలిపారు.

# 24/7 సేవల్లో హైడ్రా..

మొదటిపేజీ తరువాయి

ఏర్పాట్లను చేసింది. కొద్దిపాటి సమస్య ఉండే ప్రాంతాలను 144గా గుర్తించి.. అక్కడ వరద ముంచెత్తకుండా చర్యలు తీసుకుంటోంది. హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు 51 రంగంలో ఉండగా.. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 150 పని చేస్తున్నాయి. మొత్తంగా 3565 మంది విధుల్లో నిమగ్నమై ఉన్నారు. 9 బోట్లను సిద్ధం చేసుకుని సమస్యాత్మక ప్రాంతాలకు వాటిని చేరవేసింది. నగరంలో 309 ప్రాంతాల్లో హైడ్రా నిత్యం నిఘా పెట్టింది. వర్షం వస్తున్నప్పుడు వరదను అంచనా వేసి మ్యాన్ హోళ్లను తెరవడం, తర్వాత మూసేయడం, క్యాచ్పిట్ల వద్ద చెత్తను తీయడం వంటి విధులో ఉన్నారు. 20 బృందాలు నిత్యం ట్రాఫిక్ పోలీసులతో ఉంటూ.. వర్షం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చెట్లు పడిపోతే వెనువెంటనే తొలగించేందుకు ప్రత్యేకంగా బృందాలు ఉన్నాయి. ట్రాఫిక్జామ్లలో సులభంగా వెళ్లేందుకు 21 బైకు బృందాలు కూడా ఉన్నాయి. 212 డీవాటరింగ్ పంపులను నీరు నిలిచే ప్రాంతాల్లో హైడ్రా అందుబాటులో ఉంచింది. ఐఎండీ, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, తెలంగాణ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ, మూడు పోలీసు కమిషనరేట్లతో పాటు జీహెచ్ ఎంసీ, ఫైర్ కంట్రోల్ రూంలలో హైడ్రా సిబ్బంది ఉంటూ ఎప్పటికప్పుడు హైడ్రా కంట్రోల్ రూంకు సందేశాలను పంపే వ్యవస్థను ఏర్పటు చేసింది. వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం చేరవేయడమే కాకుండా.. జీహెచ్ ఎంసీ, ట్రాఫిక్ ఇలా సంబంధిత విభాగాలతో సమన్వయంగా పని చేస్తూ ఎక్కడా సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేసింది. హైడ్రా సిబ్బంది వద్ద వైర్లెస్ సెట్లను ఉంచి తక్షణం స్పందించేలా హైడ్రా చర్యలు తీసుకుంది. హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# తరాలు మారినా మారని బతుకులు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలవల్ల నర్సాపూర్ చెక్ పోస్ట్ వద్ద ఉన్న కల్వర్ట్ పైనుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దొడ్డిగూడెంలో తొమ్మిది నెలల గర్భిణి యమునకు పురిటి నొప్పులు వచ్చాయి. ఆమెను వాగు దాటించేందుకు కుటుంబసభ్యులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. గర్భిణికి పురిటి నొప్పుల విషయం తెలుసుకున్న తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్.. పోలీస్ సిబ్బందిని, ఈతగాళ్లను ఘటనాస్థలికి పంపారు. వారు తాళ్ల సాయంతో గర్భిణిని వాగు దాటించి అంబులెన్సులో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా ఈ పరిస్థితికి కారణం సింగరేణి సంస్థనే అని ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. వాగుకు అడ్డంగా మట్టి పొయ్యడంవల్ల దాదాపు 6 మీటర్ల ఎత్తున ఉన్న బ్రిడ్జి పూర్తిగా మట్టితో నిండిపోయిందని, దాంతో వరద నీరు బ్రిడ్జి మీది నుంచి పోతోందని, అందుకే గర్భిణి అవస్థలు పడాల్సి వచ్చిందని విమర్శిస్తున్నారు. ఆదివాసీ గూడేలపై సింగరేణి అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన అద్దంపడుతోందని ఆదివాసీలు మండిపడుతున్నారు. ఏ ఒక్క ప్రాణం పోయినా దానికి బెల్లంపల్లి ఏరియా ఉన్నతాధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని గొండ్వానా పంచాయతీ, రాయ్ సెంటర్ నర్సాపూర్ సభ్యుడు మడావి అమృతరావు డిమాండ్ చేశారు. ఆదివాసీల భూములు కావాలి కానీ, ఆదివాసీల కష్టాలు, అభివృద్ధి మీకు పట్టదా..? అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే హైలెవల్ వంతెన నిర్మాణాన్ని చేపట్టకపోతే నూతనంగా ఏర్పాటుచేసే అబ్బాపూర్ ఓసీని అడ్డుకుంటామని హెచ్చరించారు. కాగా గర్భిణి యమున బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మగ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.



# ఎంపీని కలిసిన వర్గల్ బీజేపీ నాయకులు

**గజ్వేల్ / వర్గల్ (ప్రజాస్వరం) :**
వర్గల్ మండలం సీతారాంపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు వర్గల్ మండల బీజేపీ అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ మేరకు సుమారు రూ. 13 లక్షల రూపాయలు మంజూరు చేస్తారని ఎంపీ హామీ ఇచ్చినట్లు మండల బీజేపీ అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి తెలిపారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బుధవారం బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఎంపీ రఘునందన్ రావు ను కలిసి సీతారాంపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించామని తెలిపారు . వెంటనే స్పందించిన ఎంపీ సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల బీజేపీ అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి తో పాటు ఎంపీని కలిసిన వారిలో ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, బూత్ అధ్యక్షులు రేన్ దాస్, గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

# ప్రాణ నష్టం జరగకుండా పకడ్బందీ చర్యలు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, ఆగస్టు 23(ప్రజా స్వరం):**
నిరంతర వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ ఐ సి కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. రానున్న మూడు రోజులు సెలవులు ఉన్నందున అనంతగిరి కి పర్యాటకులు ఎవ్వరు కూడా రాకుడదని, అనంతగిరి ట్రెక్కింగ్ ను మూసి వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అధికారులందరూ హెడ్ క్వార్టర్ మేంటైన్ చేయాలనీ, ఎలాంటి సెలవులు ఇవ్వడం జరుగదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున జిల్లా లో ప్రజలు ఎవ్వరు కూడా అత్యవసర మైతే తప్ప బయటికి రాకూడదని , ప్రజలకు , పశువులకు, ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా లో ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు) జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పశువులకు వ్యాదులు రాకుండా వెటర్నరి సిబంది అందుబాటులో ఉండి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్ తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. పెద్ద ఎత్తున (15 సెంటీ మీటర్ల )వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటేగుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్లో ఉండాలని కలెక్టర్ తెలిపారు .అంగన్వాడి , స్కూల్స్ , రెసిడెన్షియల్ లలో ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు. గజ ఈతగాళ్ళు, ఫిషర్ మెన్స్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. జిల్లాలో 155 సబ్ సెంటర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు , అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్లలో యాంటి స్నేక్ వినాన్ మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ లో ఎ ఎన్ ఎం ద్వార ఇంజక్షన్ తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అధికారులు ,సిభ్బంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో జిల్లా లో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో కాజువే ల దగ్గరకు ప్రజలు ఎవ్వరు కూడా వెల్ల కుండ బారికేడ్స్ ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు.72 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చిన రెండు బృందాలు రోప్ తో రెడిగా ఉంటారని తెలిపారు. ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు తో సమన్వయము చేసుకుంటామన్నారు. వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 7995061192, 08416235291 కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,ఆర్డి ఓ వాసు చంద్ర . ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లాల్‌గడి మలక్‌పేటలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ





**శామీర్ పేట , ఆగస్టు 13 (ప్రజాస్వరం) :**
హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమం బుధవారం లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి భారీ ఎత్తున గ్రామంలో సరస్వతీ స్కూల్ విద్యార్థులు, యువత, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని యాత్ర విజయవంతం చేశారు. త్రివర్ణ పతాకం గౌరవాన్ని పెంపొందించడం కోసం నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం మహా గొప్పది. నరేంద్ర మోడీ ఇచ్చినటువంటి పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు లాల్ గాడి మలక్ పేట గ్రామంలో వీధి వీధిలో తిరంగా పతాకాన్ని చూపిస్తూ హర్ ఘర్ తిరంగా అంటూ జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలతో గ్రామం మారూ మ్రోరోగింది. ప్రతి వీధి వీధిలో వాడవాడలో త్రివర్ణ పతాకం విలువలను చూప్పుతూ గ్రామంలో పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ మాలతి మాధవరెడ్డి, యుమోర్చా అధ్యక్షులు శరత్ కుమార్, మాజీ ఎంపిటిసి ఆల ఇందిరా రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నేరేడు అశోక్ కుమార్, మల్యాల మహేష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు మండల జనరల్ సెక్రెటరీ రాయి, శ్రీకాంత్ రెడ్డి, తుంకి భాస్కర్, వంగ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి పాక మల్లేష్ ముదిరాజ్, కిరణ్ రెడ్డి, భూత్ అధ్యక్షులు తేజకాంత్, సిహెచ్ రాజేష్ మాజీ మండల కార్యవర్గ సభ్యులు శ్రీనివాఎస్, కార్తీక్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు

## ఎస్పీ నారాయణ రెడ్డి



**వికారాబాద్, ఆగస్టు 13 (ప్రజాస్వరం) :**
2012 సంవత్సరంలో వికారాబాద్‌లో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి బుధ వారం జీవిత ఖైదు విధించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. 2012 సంవత్సరంలో వికారాబాద్ పట్టణంలోని బీటీఎస్ కాలనీకి చెందిన మిర్యాల భాగ్యలక్ష్మిని ఆమె భర్త మిర్యాల రాజు మరియు అతని పెదనాన్న కుమారుడు మల్లేశం కలిసి దారుణంగా హత్య చేశారు. మిర్యాల రాజు జులాయిగా తిరుగుతూ, మద్యానికి బానిసయ్యాడు. తన సొంత ఇంటిని అమ్మాలని ప్రయత్నించగా, భార్య భాగ్యలక్ష్మి పిల్లల భవిష్యత్తు కోసం ఇంటిని అమ్మవద్దని అభ్యర్థించింది. దీంతో ఆగ్రహానికి గురైన రాజు, మల్లేశంతో కలిసి 29.05.2012న భాగ్యలక్ష్మి మెడకు కేబుల్ వైర్ చుట్టి హత్య చేశారు. ఈ ఘటనపై మృతురాలి తల్లి కుర్వ కిష్టమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ లచ్చి రామ్ గారు క్రైమ్ నంబర్ 143/2012, సెక్షన్ 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల ఆధారంగా గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విని, నిందితులు మిర్యాల రాజు, మల్లేశంలను దోషులుగా నిర్ధారించారు. నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి జీవిత ఖైదుతో పాటు రూ. 5,000 జరిమానా విధిస్తూ ఈరోజు తుది తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు మరియు ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి గ అభినందించారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుధాకర్ రెడ్డి, మొదటి దర్యాప్తు అధికారి లచ్చిరామ్, అప్పటి ఎస్ఐ శ్రీనివాస్, ప్రస్తుత వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ప్రస్తుత వికారాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ భీమ్ కుమార్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎల్. నరేందర్ మరియు లైజన్ ఆఫీసర్ బి. వీరన్న (ఎస్ఐ)లను ఆయన పేరు పేరునా ప్రశంసించారు.



# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

## ఎస్సై భీమరి సృజన

**నార్సింగి, (ప్రజా సర్వం) :**
మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలోని జాతీయ రహదారి 44 పై నార్సింగి ఎస్ఐ బీమరి సృజన సిబ్బంది తో కలిసి వాహనల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంగ్ రూట్ లో వస్తున్న వాహనదారులకు జరిమానాలు విధించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ, వాహనాలను రాంగ్ రూట్ లో నడపరాదని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రాణం విలువైనదని ఒక్కసారి పోతే తిరిగి రాదన్న విషయం గుర్తుంచుకోవాలని, ప్రమాదం లో ఒక వేళ ప్రాణాలు పోతే తమ పై ఆధార పడిన వారి కుటుంబం పరిస్థితి ఎమై పోతుందో ఆలోచించుకోవాలని సూచించారూ. ప్రతీ ఒక్కరూ విధిగా వాహనలకు సంబంధించిన పేపర్లు వెంట ఉంచుకోవాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ నియమాలను పాటించాలని, లేకపోతే వారి పై చట్టరీత్య చర్య లు తీసుకుంటామని ఆమె అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మ విద్య అందించాలి

**రామాయంపేట, ( ప్రజా సర్వం) :**
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఎఫ్ఎల్ఎం మేలా నిర్వహించారు. మండల పరిధి లోని సుమారు 18 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభంగా భోజనం చేసేందుకు పలు పరికరాలు తయారు చేశారు. ఉపాధ్యాయులు తయారుచేసిన పరికరాలను మేళాలో ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మ విద్య అందించడం కోసమే ఎమ్మెల్యే మేళా నిర్వహించినట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజనీకుమారి పాల్గొన్నారు.




# అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ కమిషనర్ వసంత



**జవహర్ నగర్, ఆగస్టు 13, ( ప్రజాస్వరం ) :**
భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ వసంత అన్నారు. బుధవారం మునిసిపల్ కార్యలయంలో కమీషనర్ ఎన్ వసంత ఆధ్వర్యములో వఎలక్ట్రికల్, ఇరిగేషన్, పోలీస్,మెడికల్, మునిసిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు. వారి వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అన్ని శాఖలు సమన్వయంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అమే సూచించారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించి వర్షం నీరు సాఫీగా ప్రవహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ప్రజల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అత్యవసర పరిస్థితులలో ఫోన్ నెంబర్,8074064746 & 9963996908 సంప్రదించాలన్నారు కార్యక్రమం లో మునిసిపల్ డి ఇ మాధవ చారి, మేనేజర్ నగేష్ బాబు, ఆర్ ఓ వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ లు, వార్డు ఆఫీసర్స్,ఎలక్ట్రికల్ ఏ ఇ సాంబ శివ రావ్ , ఇరిగేషన్ ఏ ఇ, స్వప్న, డాక్టర్ తేజస్విని, పోలీస్ సిబ్బంది శేఖర్,విజయేంద్ర మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

**మెదక్ ఆగస్టు 13 (ప్రజా స్వరం) :**
నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ సిబ్బందితో చేయించారు. మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధుసుధన్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఆర్ఐ లు రామకృష్ణ, శైలందర్, ఏవో మణి సిబ్బంది పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలను అరికట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా




**శామీర్‌పేట, ఆగస్టు 23 (ప్రజాస్వరం) :**
ఆరోగ్యానికి హానికరమైన మాదకద్రవ్యాలను నిరోధించుటకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పిలుపునిచ్చారు. నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జెఎల్‌బి హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, జిల్లా సంక్షేమ అధికారి శారద, కమ్యూనిటీ ఎడుకేటర్ విజయ, వివిధ శాఖ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంద్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా యువత పాటుపడాలని సూచించారు. మాదక ద్రవ్యాల నివారణపై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, డ్రగ్స్ తీసుకునే, అక్రమ రవాణా చేసే వారి గురించి తెలిసిన సమాచారాన్ని 1908 టోల్ ఫ్రీ నంబరుకు తెలియజేయాలని సూచించారు.

# ‘సుప్రీం’ తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు

## వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్



**వికారాబాద్, ఆగస్టు 13 (ప్రజాస్వరం) :**
గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్ ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. తమ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ వ్యతిరేకించడం మరియు ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్ లను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఉద్యకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ పిటిషన్ దాఖలు చేయడంతో... గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిందన్నారు. గతంలో కూడా దాసోజు శ్రవణ్ ఒక ఉద్యమ నేతగా సహచర ఉద్యమకారుడికి అన్యాయం చేయొద్దంటూ కోదండరామ్ కు సైతం లేఖ రాశారు. న్యాయం కోసం గవర్నర్ గారి నిర్ణయంపై కోర్టుకు వెళ్లిన ఆయనకు అనుకూలంగా తీర్పు రావడం సంతోషాన్నిచ్చింది. చివరకు న్యాయమే గెలిచింది అని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిది, సుప్రీం తీర్పుతోనైనా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి జ్ఞానోదయం జరగాలని ఆశిస్తున్నాను అన్నారు.

# నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వదం



**జవహర్ నగర్, ఆగస్టు 13, ( ప్రజాస్వరం ):**
జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కార్మికుల శంకర్ గౌడ్ ద్వితీయ కుమార్తె మాజీ కార్పొరేటర్ నిహారిక గౌడ్ వివాహం వెంకటేష్ గౌడ్ తో బుధవారం ఓర్ల కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా జరిగింది వివాహానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో, మాజీ మేయర్లు మేకల కావ్య, శాంతి కోటేష్ గౌడ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

**మెదక్ ఆగస్టు 13 (ప్రజా స్వరం) :**
పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం చిలిపి చెడు మండలం బండ పోతంగల్ గ్రామంలో నిర్వహించిన పశువుల టీకాలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పశువైద్యులతో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూగజీవాలకు వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 1,42,000 పశువులకు సంబంధించి బ్లూ టంగ్ వాక్సినేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని, ముద్ద చర్మ వ్యాధి 45,000 టీకా అందుబాటులో ఉంచుకొని ఈ వ్యాక్సినేషన్ సంబంధించి 80% కార్యక్రమం పూర్తి చేశామని చెప్పారు. పశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, పశు రైతులు తమ పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. అనంతరం పాల ఉత్పత్తిని పెంచే మినరల్ మిక్చర్, క్యాల్షియం ప్యాకెట్స్ పశు గ్రాస విత్తనాలు కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య, నర్సాపూర్ ఏడి జనార్ధన్, చిట్కుల్ పశు వైద్యాధికారి వినోద్, ఇతర వైద్యాధికారులు ప్రియాంక, గీతా మాధురి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో అతి భారీ వర్షం

## అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి
## అధికారులకు సిబ్బందికి సెలవులు రద్దు
## ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ కు 9391942254 సమాచారం ఇవ్వండి
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ఆగస్టు 13 (ప్రజా స్వరం) :**
ఈ నెల 14 నుండి 16 వరకు మెదక్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తుగానే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన సహాయక చర్యలు, అప్రమత్తతతో కూడిన సన్నద్ధతపై ఆయా శాఖల వారీగా దిశా నిర్దేశం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామన్నారు. క్షేత్ర స్థాయిలో కార్యదర్శి నుండి జిల్లా స్థాయి అధికారి వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగుల సెలవులు రద్దు చేశామన్నారు తన అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని స్పష్టం చేశారు. పశువులను ఆరు బయట మేతకు వదలకుండా ఇంటి పట్టునే వరద చేరని ప్రాంతాల్లో సురక్షితంగా ఉంచాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని, ఏ సమయంలో కుండపోత వర్షం పడుతుందో తెలీదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేసేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు సూచించారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, మూగ జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉన్నారన్నారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని, తీసుకుంటున్నట్లు తెలిపారు. చెప్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, దారిమళ్ళింపు చర్యలలో పోలీసు, సిబ్బంది క్రియాశీలంగా పాల్గొనాలని ఆదేశించినట్లు చెప్పారు. మున్సిపల్ మరియు పంచాయతీరాజ్ సమన్వయంతో క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు.

# ఘనంగా ఆలయ వార్షికోత్సవం

**రామయంపేట, (ప్రజా సర్వం) :**
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి 8వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆర్యవైశ్య మహిళ సభ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహంకాళి మాత దేవాలయం నుండి వాసవి మాత దేవాలయం వరకు అమ్మవారి విగ్రహం, 200 కళాశాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు గుండు సత్యనారాయణ సెక్రటరీ ఎనిశెట్టి అశోక్ కమిటీ మెంబర్లు చిగుళ్లపల్లి వెంకటేశం వైశ్య సంఘం సెక్రెటరీ పల్లెల రమేష్ తోట గగన్ యాద నాగరాజ్ తోట కిరణ్ కందుకూరు శ్రీనివాస్ ఇమ్మడి శ్రీనివాస్ గజవాడ శ్రీనివాస్ కాసం రాజు కాసం సంతోష్ ,ఆర్య వైశ్య మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఎనీ శెట్టి శ్రీవాణి అశోక్ సెక్రెటరీ కొమ్మర్ల లావణ్య కోశాధికారి గుండు శ్యామల పిఆర్ఓ కొండేరి మౌలిక మహిళా సంఘ సభ్యులు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతుల ఆరిగోస : హరీష్ రావు

**సిద్దిపేట, (ప్రజాస్వరం ) :**
యూరియా కోసం రైతులు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితి కల్పించాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై హరీష్ రావు మండిపడ్డారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తీరిన రైతులను చూసి అయన ఆగి రైతులతో మాట్లాడారు. హరీష్ రావు మాట్లాడుతూ రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యానించారు. ఎనిమింది మంది బీజేపీ ఎంపీ లు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడం లో విఫలం అయ్యారనీ మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరత పై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదని అన్నారు. నాలుగు రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని రైతులు పడిగాపులుకాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపీ లకు తగిన గుణపాఠం చెపుతారు. రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీ కి పోయాడు కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు ఎక్కువ పని తక్కువ అని ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డి కి తిట్ల మీద ఉన్న ద్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కెసిఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని అన్నారు. వెంటనే ఓటీపీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నాని అన్నారు.





# స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, ఆగస్టు 13(ప్రజా స్వరం) :**
జిల్లాలో జరిగే స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. బుధవారం సాయంత్రం స్వాతంత్య దినోత్సవ వేడుకలు కల్లెక్ట్రేట్ కార్యాలయ ఆవరణలో జరుపుటకు ఏర్పాట్లు చేయాలని, గ్రౌండ్ అంతా దస్ట్ వేసి చదును చేసి సిద్దంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో తేది: 18 82025 నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్నిరద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవ్వరు కూడా కల్లెక్ట్రేట్ కార్యాలయానికి రాకుడదని తెలిపారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ,అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,ఆర్డి ఓ వాసు చంద్ర . ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ భవన్ నిర్మాణానికి సౌకర్యాల కల్పన

**తాండూరు, ఆగస్టు 13(ప్రజా స్వరం) :**
హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ నర్సిములు ఆధ్వర్యంలో ఈరోజు విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి 3 ఫేజ్ కరెంటు వైర్లతో పాటు 3 స్తంభాలను హిందూ ఉత్సవ సమితి స్థలములోకి తీసుకెళ్లి పనిని ప్రారంభించడం జరిగింది. అలాగే మంచినీటి సౌకర్యార్థం రెండు రోజులలో బోరును కూడా వేయనున్నట్లు తెలిపారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి భవన నిర్మాణం పనులు స్థానిక శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి సహకారంతో అలాగే నియోజకవర్గ స్థాయి నాయకులు, అధికారులు, హిందూ హైందవ సోదరుల సహాయ సహకారాలతో వెంటనే ప్రారంభిస్తామని హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ నర్సిములు అన్నారు.



# బీమా పథకాలపై ప్రజలకు అవగాహన

**రామయంపేట.13. (ప్రజా సర్వం) :**
మెదక్ జిల్లా రామాయంపేట సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ దారాసింగ్ నాయక్ బుధవారం రామయంపేట శాఖను ఆయన సందర్శించారు. అనంతరం రామాయంపేట శాఖ మేనేజర్ సత్యనారాయణ తో పాటు వరంగల్ రేంజ్ జోనల్ కృష్ణమోహన్ లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, రామాయంపేట సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణలు మెదక్ జిల్లా రామాయంపేట మండలం దామరచెరువు గ్రామానికి వెళ్లి గ్రామంలోని గ్రామస్తులకు ప్రధానమంత్రి సురక్ష బీమా,జీవన జ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన పథకాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జోనల్ హెడ్ దారాసింగ్ నాయక్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనపథకం కింద కేవలం 20,రూపాయలు కడితే రెండు లక్షల ప్రమాద బీమా,జీవన జ్యోతి బీమా యోజన కింద 436,రూపాయలు కడితే జీవిత బీమా వర్తిస్తుందని పెన్షన్ యోజన పథకం కింద అతి తక్కువ పెట్టుబడితో వృద్యప్యంలో అధిక ప్రయోజనాలు పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు మేము బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని మీ ఖాతాకు ఈ కేవైసీ గడువు ముగిసిందని ఇంకా మీ ఈ కేవైసీ,అవలేదని నీకు వచ్చిన ఓటీపీ చెబితే మీ ఖాతా ఈ కేవైసీ పూర్తి అవుతుందని మోసం చేస్తారని అలా ఫోన్ లు వస్తే మీకు సమీపంలో ఉన్న బ్యాంకును సంప్రదించాలని గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ కృష్ణమూర్తి, మెదక్ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ,బ్యాంకు సిబ్బంది, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ కే.నరేష్ బి, నరేష్ వంశీ, ప్రవీణ్, నాగరాజు, వినోద్,బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రేష్మ పాల్గొన్నారు.





# అప్రమత్తంగా ఉండాలి

## తహశీల్దార్ రజనీకుమారి



**రామాయంపేట, (ప్రజా సర్వం) :**
మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో రానున్న 24 గంటల్లో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామాయంపేట తహశీల్దార్ రజనీకుమారి సూచించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని సూచించారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్ సిబ్బంది, అంగన్వాడి, ఆశ వర్కర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఆపద వచ్చిన ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

# అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ సుధీర్





**వికారాబాద్, ఆగస్టు 13(ప్రజాస్వరం) :**
గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆది కర్మయోగి అభియాన్ లో భాగంగా గిరిజనుల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధ్యక్షతన అనుబంధ శాఖల అధికారులతో ఓరియంటేషన్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 13 మండలాల్లోని 31 గ్రామపంచాయతీలలో గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు సంక్షేమ పథకాలను అమలుపరచాలన్నారు. గ్రామాల్లో గిరిజనుల అవసరాలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఇల్లు, రేషన్, ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. గ్రామాలకు అనుసంధాన రోడ్లు, తాగునీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరా తో పాటు ఇంటర్నెట్ సదుపాయాలు కలిగించేలా అధికారులు పనిచేయాలన్నారు. గిరిజనుల ఆరోగ్య భద్రతకు గాను ఇన్సూరెన్స్ నమోదు కు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గిరిజనుల సమస్యలపై సమావేశాలు నిర్వహించి అర్జీలను స్వీకరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ వర్క్ షాప్ లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డీఈవో రేణుకా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు రవి, చల్మారెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు లతో అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాల నిరోధకంపై ప్రతిజ్ఞ

**వికారాబాద్, ఆగస్టు 13(ప్రజా స్వరం) :**
మాదక ద్రవ్యాల నిరోధకం పై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ''నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను.' ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,ఆర్డి ఓ వాసు చంద్ర . జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వదం


**మెదక్, (ప్రజా సర్వం) :**
మెదక్ పట్టణం లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ సిబ్బంది నతానియల్ లేట్.శాంతి కుమారి కూతురు అమూల్య వివాహం కీర్తి కుమార్ తో బుధవారం మెదక్ సీఎస్ఐ చర్చిలో జరిగింది. అదేవిధంగా మెదక్ పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు సాప. పాపయ్య శేఖమ్మ కుమారుడు శ్రావణ్ వివాహం శ్రావణి తో మెదక్ పట్టణంలోని న్యూ భారత్ ఫంక్షన్లో జరిగింది. ఈ వివాహాలకు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇఫ్కో మాజీ డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.వీరితోపాటు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు. ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆరేళ్ల. గాయత్రి,ఆర్కే.శ్రీనివాస్, మెదక్ హవెలిఘన్పూర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.



# లక్ష్మినరసింహా స్వామి ఆలయ ప్రారంభోత్సవం

**పరిగి, ఆగస్టు 13 (ప్రజాస్వరం):**
వికారాబాద్ జిల్లా పరిగి నియోజక వర్గం దోమ మండల పరిధిలోని గుండాల గ్రామంలో నూతనగా నిర్మించిన శ్రీ లక్ష్మినరసింహా స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవంలో బుధ వారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు . పరిగి నియోజకవర్గ ప్రజలు క్షేమంగా ఉండాలని ఈ సందర్భంగా దేవుణ్ణి కోరుకున్నట్లు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు ,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే సిస్టం కింద ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ



**వికారాబాద్, ఆగస్టు 23(ప్రజా స్వరం) :**
జిల్లాలో రెండవ విడత లైసెన్సు సర్వే సిస్టం క్రింద ఎంపిక కాబడిన (128) మంది అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల ఆగస్టు 18 వ తేది సోమవారం నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ స్టడీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ సివిల్ సర్జన్ ద్వారా ఫిట్ నెస్ సర్టిఫికెట్ల తో మద్గుల్ చిట్టంపల్లిలో గల డి ఆర్ సి బిల్డింగ్ కేంద్రానికి ఉదయం 10:00 గంటల వరకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.



# ఎక్సైజ్ సీఐ,ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**జమ్మికుంట, ప్రజాస్వరం**

బుధవారం రోజున స్థానిక జమ్మికుంట గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జమ్మికుంట ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ, మాధవి లత, ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. దీనిని ఉద్దేశించి ఎక్సైజ్ సీఐ,మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారి యువత బానిస అవుతే వారి జీవితం సర్వనాశనం అవుతుందని అంతేకాకుండా కన్న తల్లి దండ్రుల యొక్క ఆశయాలను నిర్వీర్యం చేసిన వాళ్ళు అవుతారని డ్రగ్స్ఆ మ్మేటు వంటి లేదా డ్రగ్స్ తీసుకునేటువంటి విద్యార్థిని విద్యార్థులు కావచ్చు ఇంకా ఎవరైనా మీకు తెలిసిన వారు ఉంటే ఎక్సైజ్ సీఐ, కు సమాచారం ఇవ్వవలసిందిగా పిల్లల్ని ఉద్దేశించి సీఐ మాధవి లత, తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వి.పెద్దన్న, మరియు ఎండి ఫయాజుద్దీన్, శైలజ, ప్రిన్సిపల్ కుమారస్వామి, అధ్యాపకులు రాగశ్రీ, అంజిబాబు, రమేష్,సాగర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

- **తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం.**
- **మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం :**
- **పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**




**రామగుండం, ప్రజాస్వరం :**

నాషా ముక్త్ భారత్ అభియాన్2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్ ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు.

**సీపీ పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**

నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏవో శ్రీనివాస్, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, సిసిఆర్ బీ ఇన్స్పెక్టర్ సతీష్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, ఆర్ ఐ లు శ్రీనివాస్ వామనమూర్తి, సిపిఓ సూపరిండెంట్ లు ఇంద్రసేనారెడ్డి సందీప్, సంధ్య, వివిధ విభాగాలకు చెందిన ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# పరిశుభ్రతకు ప్రధాన ప్రాధాన్యత

- **10వ వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయిస్తున్న**
- **పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటరి రాజు**

**మంథని,ప్రజాస్వరం**

వర్షాలు అధికంగా కురుస్తుండడంతో డ్రైనేజీ శుభ్ర పరచడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిశుభ్రతకు ప్రధాన ప్రాధాన్యత ఇస్తున్నామని మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటరి రాజు అన్నారు. రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు లు ఈ వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకన్న సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం అలాగే దోమల బెడద లేకుండా బ్లీచింగ్ పౌడర్ ను మున్సిపల్ సిబ్బందితో చల్లించారు. వర్షాలు అధికంగా ఉన్న మూలంగా ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రపరచాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ కమిషనర్ కు పట్టణ ప్రజలు వివరించారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషోర్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెరుగు సతీష్, కవుటం సాయి పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో గర్భిణికి పీత కష్టం

- **భారీ వర్షాలతో ఉప్పొంగిన నర్సాపూర్ వాగు**
- **పురిటి నొప్పులతో వాగు దాటలేక అవస్థలు**
- **స్పందించిన తాండూర్ మాదారం ఎస్సై లు**
- **ఎట్టకేలకు వాగు దాటించి బెల్లంపల్లి ఆసుపత్రికి తరలింపు**

**తాండూర్; ప్రజాస్వరం**



గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కొడుతున్న వర్షాల వల్ల మంచిర్యాల జిల్లాలోని తాండూర్ మండలంలో గల నరసాపూర్ సమీపానగల వాగు ఉప్పొంగి పారుతుండడంతో ఒక గర్భిణి పడిన కష్టం సీత కష్టమని చెప్పక తప్పదు. వివరాలు ఇలా ఉన్నాయి. మంచిర్యాల జిల్లాలోని తాండూర్ మండలం లోని నర్సాపూర్ గిరిజన గ్రామానికి చెందిన గర్భిణి యమునకు బుధవారం ఉదయం పురిటి నొప్పు వచ్చాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు మండలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షంతో కురిసింది. దీంతో నరసాపూర్ సమీపంలోని వాగు ఉప్పొంగి వరదనీరు ఉధృతంగా ప్రవహించింది. గర్భిణీ కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా వాగులోని వరద ఉధృతికి ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న తాండూర్, మాదారం ఎస్సైలు కిరణ్ కుమార్, సౌజన్య,కాంగ్రెస్ నాయకులు సూరం రవీందర్ రెడ్డి,పోలీస్ సిబ్బందితో వాగు వద్దకు చేరుకున్నారు. వాగు ఉధృతి కారణంగా గర్భిణిని పోలీసులు స్థానికుల సహాయంతో తాడుతో వాగు అవతలికి దాటించారు. అనంతరం ఆమెను 108 అంబులెన్స్ లో బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించారు. వాగు ఉధృతి ప్రవాహం వల్ల పోలీసులు సాహసం చేసి నిండు గర్భిణిని వాగు దాటించడం పట్ల గిరిజనులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. వరదల కారణంగా గ్రామాల్లో ఏమైనా సమస్యలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సైలు పేర్కొన్నారు.




# చిన్నకోడూరు మండలం లో కలెక్టర్ పర్యటన

**సిద్దిపేట,ప్రజాస్వరం**

చిన్నకోడూరు మండలం లో కురిసిన వర్షాలు రోడ్లపై నీరు చేరిన పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు చిన్న కోడూరు గ్రామంలోనీ బ్రాహ్మణ చెరువు మత్తడి దూకుతూ నీరు లో లెవెల్ వంతెన పై నుండి వస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి ఉధృతి పెరిగితే రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు తెలిపారు. స్థానిక అధికారులు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలనిసూచించారు. చిన్నకోడూరు వద్దగల రైల్వే బ్రిడ్జి కింద అండర్ పాస్ లో పూర్తిగా నీట మునిగిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీరు పూర్తిగా వెళ్లే వరకు రాకపోకలు నిలిపివేయాలని రెవెన్యూఅధికారులను ఆదేశించారు. బ్రిడ్జి పక్కన తాత్కాలికంగా బీటీ రోడ్ వెయ్యాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే అధికారులు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలనిఆదేశించారు. మండలంలోని చౌడారం, మేడిపల్లి గ్రామంలోని పలు పురాతన వంతెనలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రానున్న రెండు రోజుల్లో అతి భారీ వర్షాలుకురుస్తాయని తెలిపారు. వంతెనల వద్ద నీటిమట్టం స్థాయిలను తరచూ మానిటర్ చేయాలి.అధిక వర్షాలు కురిసినప్పుడు శనిగరం రిజర్వాయర్ పూర్తిగా నిండి మండలంలోని చేర్ల అంకిరెడ్డిపల్లి గ్రామంలో శనిగరంరిజర్వాయర్ యొక్క బ్యాక్ వాటర్ వచ్చే ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామస్తులు ప్రతి సంవత్సరం చెరువు నుండి పలు నివాసాలు పూర్తిగా ముంపునకు గురవుతాయని దానితోపాటు పక్కనగ్రామంలోకి పాములు, ఇతర జీవులు వస్తుంటాయని కలెక్టర్ కు తెలిపారు. వరద ప్రభావానికి గురవుతున్న బాధిత కుటుంబాలకు గ్రామంలోని సురక్షిత 25 మందికి ఇంటి స్థలాలను ప్రభుత్వం అందించిందని వారికి ఇందిరమ్మ పథకంలో ఇల్లు కేటాయించాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం ముంపునకు గురవుతున్నందున దీనికి తప్పనిసరిగా శాశ్వత పరిష్కారం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగాఉండాలని గ్రామస్తులకు తెలిపారు.

# అవసరమైతేే తప్ప ప్రజలు బయటికి రావద్దు

- **అధికారులంతా అప్రమత్తంగా ఉండండి..**
- **హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**

**జమ్మికుంట, ప్రజాస్వరం**



విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందేనని, హుజురాబాద్ నియోజకవర్గం లోని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,అన్నారు. బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్షాకాలం సందర్భంగా అధికారులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే రాష్ట్రం అంతా అతలాకుతలం అవుతుందన్నారు. రానున్న మూడు రోజుల్లో నిస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున హుజురాబాద్ నియోజకవర్గం లో అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎలాంటి విపత్తునైనా ఎదురుకోవడానికి అదికారులు సిద్ధంగా ఉండాలన్నారు. తాను కూడా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రజలకు అందుబాటులోనే ఉంటానని ఎక్కడ ఏ సమస్య ఉన్న వెంటనే అధికారులు తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజలకు ఏఇబ్బంది తలెత్తిన తనకు సమాచారం అందిస్తే అధికారులను పంపించి వెంటనే రక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వర్షాలతో ఇబ్బందులు తలెత్తితే అవసరమైతే ప్రజలకు సహాయం అందించేందుకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, జరగకుండా చూడాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రజలకు వర్షాల వల్ల ఏ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గం లోని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్పా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లే రైతులు సైతం చాలా జాగ్రత్తగా ఉండాలని, మోటర్లు ఆన్ చేసేటప్పుడు తడిచేతులతో తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు



# బద్వేల్ నియోజకవర్గాన్ని అన్నమయ్య జిల్లాలో చేర్చాలి

- **బద్వేల్ ప్రజాసంఘాల డిమాండ్..**

**బద్వేలు, ప్రజాస్వరం**

నియోజవర్గాలను అభివృద్ధి చేయడం మాని అక్కడ కలుపుతాం ఇక్కడ కలుపుతాం అని ప్రజలను కన్ఫ్యూజన్ చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని ప్రజాసంఘాల నాయకులు కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. బుధవారం బద్వేలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేవీపీస్ జిల్లా కార్యదర్శి బండి జకరయ్య, డిహెచ్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగె వెంకటరమణ,పార్స్ రాష్ట్ర అధికార ప్రతినిధి పిచ్చయ్య, దళిత సీనియర్ నాయకులు కేశవయ్య, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం అన్నమయ్య జిల్లాలో కలిపి ఆలోచనను ప్రభుత్వం విరమించుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, బద్వేల్ నియోజకవర్గం చైతన్యవంతమైందని ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని, నియోజకవర్గంలో అభివృద్ధి కోసం కార్యాచరణ చేయాలి తప్ప ప్రజలను కన్ఫ్యూజన్ చేసే ఆలోచన మంచి పద్ధతి కాదని, నియోజవర్గంలో పనులు లేక అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని దీని అభివృద్ధికి కార్యాచరణ చేయాలి తప్ప నియోజకవర్గాన్ని మారుస్తాము అని అనడం కూటమి ప్రభుత్వానికి తగదని వారన్నారు. నియోజవర్గాన్ని మార్చి ఆలోచనను ఆపుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఓ ఎస్వి ప్రసాద్, ఎన్ ప్రసాద్ నడిబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరేడ్ గ్రౌండ్ పరిశీలించిన సిపి డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట,ప్రజాస్వరం**

15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించే సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ పరిశీలించారు. . రాబోవు రెండు రోజులువర్షాలు ఉన్నందున స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవిన్యూ అధికారులతో కలిసి తగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, పూర్ణచందర్, రాజేష్, తదితరులుపాల్గొన్నారు.





## శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్,ప్రజాస్వరం**


శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా గంజాయి పట్టుబడింది. బ్యాంకాక్ నుంచి ఇండిగో ఎయిర్ వేస్‌లో వచ్చిన మహిళ దగ్గర కస్టమ్స్ అధికారులు 13.3కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహిళను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. కాగా గత నెల కూడా బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద రూ.40కోట్లు విలువ చేసే హైడ్రోఫోనిక్ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.



## అమెరికాతో తో ఫ్రీ ట్రేడింగ్ మార్కెట్ ను రద్దు చేయ్యాలి

**ఆత్మకూరు,ప్రజాస్వరం**

రైతు. కార్మిక సంఘాలు అమెరికతో అమెరికాతో ఫ్రీ ట్రేడింగ్ మార్కెట్ ఒప్పందాన్ని వ్యతిరేకించాలని నంద్యాల జిల్లా ఆత్మకూరు మండల సెంటర్లో రైతు, కార్మిక సంఘాల నాయకత్వంనా మోటార్ సైకిల్ ర్యాలీ చేసి ఒప్పందం కాపీలను దద్దం చేస్తున్నా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి. ఏసురత్నం, కౌన్ వెజ్ సంగం జిల్లా కార్యదర్శి పి సుధాకర్, పండ్ల తోటల రైతు సంఘం అధ్యక్షుడు మహబూబ్ బాషా, సిఐటియూ టౌన్ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షుడు ఏ .రణధీర్, మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ బాషా,యం. వీరన్న, జిల్లా నాయకులు జి. దాసు తదితరులు పాల్గొన్నారు



## శాశ్వత మాస కల్యాణోత్సవానికి 1,12116

**బ్రహ్మంగారిమఠం, ప్రజాస్వరం**

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సజీవ సమాధి ప్రాంగణంలో శుద్ధద్వాదశి రోజున శాశ్వత మాస కళ్యాణ మహోత్సవం నిర్వహించుటకు శ్రీ స్వామి వారి అనుజ్ఞ అయిఉన్నది. కావున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల గ్రామ వాస్తవ్యులు అయిన v.దయానంద చారి మరియు v.రఘువీరా రెడ్డి గార్లు N.వీరంభట్లయ్య స్వామి వారు మరియు బేస్తవారిపేట పూజారి ఆధ్వర్యంలో చైత్ర శుద్ధ ద్వాదశి రోజున శాశ్వత మాస కళ్యాణం నిర్వహించుటకు 1,12,116.00 అక్షరాల ఒక్క లక్ష పన్నెండు వేల నూట పదహారు రూపాయలు ఇవ్వటం జరిగినది. వీరికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్పర్సన్ సి శంకర్ బాలాజీ మరియు మేనేజర్ ఎన్ ఈశ్వరచారి గార్లు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలు ఇవ్వడం జరిగినది. మర్యాదలతోసత్కరించి ప్రసాదాలు ఇవ్వడం జరిగినది.



## ఘనంగా ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం,ప్రజాస్వరం**

కేంద్ర మాజీ మంత్రి ఖమ్మం జిల్లా ఆడబిడ్డ ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి 70 వ జన్మదిన వేడుకలను బుధవారం మణుగూరు రేణుకా చౌదరి క్యాంప్ ఆఫీస్ లో అక్షర మహిళా మండలి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రేణుక చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గురజాల గోపి మాట్లా డుతూ రేణుక చౌదరి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా రేణుక చౌదరి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీని ఎదురులేని శక్తిగా నిలిపిందన్నారు.ఆమె ఇలాంటి పుట్టినరో జులు మరెన్నో జరుపుకోవా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎం. డి షరీఫ్, అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, షబానా, శ్యామల చక్రి, రేణుక, కిషన్ నాయక్, శేఖర్, సాయి, బాబు, పెద్ద ఎత్తున మహిళలు, అక్షర మహిళా మండలి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- **ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**

**సి.బెళగల్, ప్రజాస్వరం**

కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలంలోని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హులైన రైతులందరికీ 7000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు సంఘీభావంగా మండల కన్వీనర్ బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. సి.బెళగల్ గ్రామానికి చేరుకున్న విష్ణువర్ధన్ రెడ్డి, బొగ్గుల దస్తగిరికి తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాల నుండి బస్టాండ్ వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కేడీసీసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులను, తెలుగుదేశ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, సి.బెళగల్ మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం రైతుల ఖాతాల్లో ఏడు



వేల రూపాయలను జమ చేసిన సందర్భంగా దాదాపుగా 100 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని, రాష్ట్రంలో దాదాపుగా 90 శాతం జలాశయాలు పూర్తి నీటిమట్టానికి చేరుకున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతాంగ ప్రభుత్వమని, రైతులకు సంక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అలాగే సి.బెళగల్ గ్రామంలోని ప్రధాన రహదారి కొరకు నిధులు మంజూరయాయని, అతి త్వరలో శాశ్వత రహదారి నిర్మిస్తామని తెలిపారు. అనంతరం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతోనే పునర్నిర్మిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ హాయంలోనే ప్రతి రైతుకు చేయూతనందించడానికి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా అర్హులైన ప్రతి రైతుకు 7,000 రూపాయలను అందించిందని తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. ఆగస్టు 15న శ్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. గత ఏడాదిలో తీవ్రంగా నష్టపోయిన మిర్చి, పొగాకు రైతులను ఆదుకున్నామని తెలిపారు. మండలంలోని సి.బెళగల్, బ్రాహ్మణ దొడ్డి, పలుకుదొడ్డి చెరువులు నింపి రైతుల కష్టాలు తీరుస్తామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నతల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుతుంటే అంతమంది పిల్లలకు 13 వేల రూపాయలను తల్లుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. అలాగే సి.బెళగల్ మండలంలో ప్రధాన రహదారులన్నీ పునర్నిర్మించడానికి త్వరలోనే టెండర్లు పిలుస్తామని తెలిపారు. కోడుమూరు నియోజకవర్గంలో త్రాగునీటి, సాగునీరు కష్టాలను శాశ్వతంగా తీరుస్తామని తెలిపారు. రాజకీయాల్లో ప్రజల సహకారం ఉన్నంతవరకు నావంతు సహాయం ప్రతి ఒక్కరికి అందిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ గ్రామాల అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు చంద్రశేఖర్, బుర్ర వెంకటేశ్వర్ల నాయుడు, సురేష్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ ఆర్.పౌలు, ఎంపిటిసి ఈరన్న గౌడ్, తెలుగుదేశం నాయకులు పోలకల అమర్నాథ్, ధనుంజయ, భీమన్న, సూర్యచంద్ర, ఇనగండ్ల తిమ్మప్ప, వెంకటేశ్వర రెడ్డి, భారీ సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- **జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**జగిత్యాల, ప్రజాస్వరం**

బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ కొనియాడారు. బుధవారం పట్టణంలోని గొల్లపల్లి బైపాస్ చౌరస్తా లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా మాజీ మంత్రి, మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘం నాయకులతో జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ లతో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంధర్భంగా జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారన్నారు. సబ్బండ వర్గాలకు



రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుందని,కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు.17వ శతాబ్దంలోనే బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం ఆన్నారు. 375 సంవత్సరాల క్రితమే కుల,మత జాతి విభేదాలు లేకుండా సమ సమాజ స్థాపన కోసం గొప్ప పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు పాపన్న ఆని కొనియాడారు. విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని ఈ సందర్భంగా ఆమే గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయలల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ సమగ్ర తనిఖీలు

**జగిత్యాల,ప్రజాస్వరం**

భద్రత చర్యలో భాగంగా జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ సమగ్ర తనిఖీలు చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో, బుధవారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో,కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ (బీడీ) టీమ్ సహకారంతో భద్రతా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో ఆలయ ప్రధాన ద్వారం , మండపాలు, భక్తుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, వసతి గృహాలు మరియు పరిసర ప్రాంతాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు.అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యక తనికి నిర్వహించారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమైన ఆలయాలు,పుణ్యక్షేత్రాలు,పండుగలు, ప్రత్యేక రోజుల్లో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయని అన్నారు.ఎవరైనా అనుమానాస్పద వస్తువులు, వాహనాలు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్ కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్‌తో పాటు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## కోరుట్ల కోట బురుజులను రక్షించాలని ఎంపి.అరవింద్ ను కోరిన వామపక్ష ప్రజాసంఘాల నాయకులు

**కోరుట్ల,ప్రజాస్వరం**

చారిత్రక నేపథ్యం వున్న కోరుట్ల కోట బురుజులు కోనేరు వాటి స్థలాలు అన్యాక్రాంతం అవుతూ కబ్జాదారుల కబంధ హస్తల్లో బందీ అవుతున్నాయని వాటిని రక్షించాలని కోరుతూ నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ, అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం, చింత భూమేశ్వర్, తిరుపతి నాయక్, భూపెల్లి నగేష్ లు కలిసి విజ్ఞప్తి చేశారు. బుధవారం నిజామాబాద్ లోని ఎంపి నివాసంలో ఎంపీ ధర్మపురి అరవింద్ ను కలిసిన నాయకులు కోరుట్ల కోట బురుజులు వాటి పుర్వాపరాలు స్థలాల రక్షణకై అనేక రకాలుగా తాము పోరాటాలు చేస్తున్నప్పటికీ లక్ష్యం నేరవేరడం లేదని వివరించారు. కొందరు స్థానిక నాయకులు రియల్టర్లతో కుమ్మక్కై దసరా ఉత్సవాలలో



అనవాయితిగా వస్తున్న దుర్గాదేవి మహిషాసుర వద స్థలంతో పాటు కోట బురుజులను, కోనేరును అనుకొని వున్న స్థలాలను పాత జివోల స్థానంలో కొత్త జివోలు తీసుకవచ్చి భూములను అమ్మేసి భవిష్యత్తులో బురుజులు భూస్థాపితం చేయాలనే కుట్ర చేస్తున్నారని వాటిని తమరే కాపాడాలని స్థానిక పార్లమెంట్ సభ్యులుగా, కోరుట్ల మన వడిగా పట్టణ ప్రజలకు న్యాయం చేయాలని కొత్త జివోలను రద్దు చేసి బురుజుల స్థలాల్లో నూతన మార్కెట్, అహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేయాలని ఎంపి అరవింద్ ను కోరారు. ఈ విషయంలో ఎంపీ సానుకూలంగా స్పందించారని పురవస్తు శాఖతో పాటు సంబందిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు కోట బురుజుల పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **పిడుగురాళ్ళ పి.హెచ్.సి డాక్టర్ రమాదేవి వెల్లడి**

**పిడుగురాళ్ల,ప్రజాస్వరం**

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమాదేవి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులలో వర్షాలు పడు తుండటంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. ఈ సీజనల్ వ్యాధుల నుండి తీసుకోవలసిన జాగ్రత్తలు, వర్షాకాలంలో దగ్గు, జలుబు, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కలుషిత నీరు త్రాగటం వలన డయేరియా, వాంతులు వచ్చే అవకాశం ఉంది అన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. దోమకాటు కు గురికాకుండా దోమ తెర, మస్కిటో కాయిల్స్ వాడాలన్నారు. ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా పరిశుభ్రమైన కాచి వడపోసిన త్రాగునీరు మాత్రమే త్రాగాలన్నారు. ఏదైనా వ్యాధి సోకిన వెంటనే డాక్టర్ ను సంప్రదించి సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ రమాదేవి కోరారు.

